# దేవుడు పంపిన మనిషి

వాణిశ్రీ




గుంటూరు నుంచి రాత్రి ఏడింటికి బయల్దేరిన హైదరాబాద్ బస్సు పత్తిపాడు వచ్చేసరికి ఎనిమిదయింది.

"భోజనాలు చేసేవారుంటే చెయ్యండి సార్." అని దిగిపోయారు కండక్టర్, డ్రైవరూను.

చాలా మంది దిగిపోయారు పరమశివుడు గూడా దిగి హోటల్లోకి వెళ్ళి భోజనం చేసి మిఠాయికిళ్ళీ నములుతూ బస్సెక్కాడు తను కూర్చుని లేచిన స్థానంలో ఒక ముసలాయన కూర్చుని వున్నాడు.

పరమ శివుడికి కిటికీ పక్కన కూర్చోవడం చిన్నప్పటి నుంచీ సరదా గుంటూర్లో ఎంతో కష్టపడి ఆ సీటు సంపాదించాడు.

"ఆ సీటు నాదండీ. గుంటూరు నుంచి వస్తున్నాను." అన్నాడు పరమశివుడు.

"అలాగా. కూర్చో నాయనా." అంటూ జరిగికూర్చున్నాడు ముసలాయన.

'హమ్మయ్య' అని నిట్టూర్చి కూర్చున్నాడు పరమ శివుడు.

"ఎక్కడికి నాయనా ప్రయాణం?" అని ప్రశ్నించాడు ముసలాయన.

'మొదలైందిరా నాయనా బోర్. ఎక్కడికి? ఎందుకు? పెళ్ళయిందా? మీపుట్టుపూర్వోత్తరాలేమిటి?...అంటూ చంపుతారు ఈ ముసలి వాళ్ళతో వచ్చిన తంటా ఇదే. లోకంలో వివరాలన్నీ తమకే కావాలి అని విసుక్కుని పైకి మాత్రం "హైదరాబాద్ వెళ్తున్నాను."

అన్నాడు మర్యాదగా.

"మాడు నాయనా. నువ్వు చిన్నవాడివి అనుభవం తక్కువ. నీమంచికే చెపుతున్నాను. బస్సుదిగి వెళ్ళేటప్పుడు నీసామాను ఎవరికైనా అప్పగించి వెళ్ళాలి గాని, ఇలా వదిలి వెళ్ళ గూడదు" అన్నాడాయన.

పరమశివుడు నవ్వి "ఆ చేతి సంచిలో ఏమున్నాయండీ. నాబట్టలే గదా?" అన్నాడు.

"బట్టలకు మాత్రం విలువ లేదూ? ఒక జత బట్టలు పోతే కనీసం నూటయాభై రూపాయలు పోయినట్లేనా?"

"అవునవును.." అని ఒప్పుకున్నాడు పరమశివుడు.

"నేను దేవుడు పంపినట్లే వచ్చి కూర్చున్నాను కాబట్టి సరిపోయింది. లేకపోతే నీ సంచీని ఏదొంగో ఎత్తుకు పోయేవాడేమో?" అన్నాడాయన.

పరమ శివుడికి వళ్ళు మండింది కాని పైకి ఏమీ అనలేదు. ఆయన వంక పరీక్షగా చూస్తూవుండి పోయాడు.

ఆ ముసలాయన ఎర్రగా వున్నాడు. వంటి మీద చొక్కా లేదు. శరీరం ముడతలు పడి వుంది. చేతిక, మొఖం మీద విభూది అడ్డనామాలున్నాయి. మొఖం గాంభీర్యంగా అనుభవాలలో జీవితం పండినట్లుగా వుంది. బస్సు బయల్దేరాక ఆయన దొంగతనాలకు సంబంధించిన కథలు చెప్పడం మొదలు పెట్టాడు. అమీనాభవ రాజ్యంలోనో, పల్లవుల కాలంలోనో జరిగినవి. అప్పటి దొంగలు ఎంత వాక చక్యంతో, బుద్ధిబలంతో దొంగతనాలు చేసేవారో వివరించాడు.

పరమశివుడు వినుగ్గా వూకొడుతున్నాడు. దారి పొడుగునా ఇలా చంపుతాడు కాబోలు ఎక్కడి వరకూ వస్తాడో కనుక్కుందామని "తమరు ఎక్కడి వరకూ?" అన్నాడు.

ఆయన నవ్వి "పిడుగు రాళ్ళవరకే." అన్నాడు.

బస్సు పిడుగు రాళ్ళపొలిమేరల్లోకి వచ్చే సరికి మూడు కథలు పూర్తయ్యాయి.

బస్సు ఆగింది.

"బాబు వెళుతున్నా. నీసంచి ఒక్కసారి తీసి అన్నీ వున్నాయో లేదో చూసుకో. ఎందుకంటే ఇప్పటి వరకూ నీ ప్రక్కన కూర్చున్నాను. పైగా నువ్వులేని సమయంలో గూడాను." అన్నాడయన లేస్తూ.

కనులకు ఇంపు మనసుకు హాయి శరీరానికి అందాన్ని ఇచ్చే అందమైన వస్త్రములు
రూపొందించుటలో ప్రఖ్యాతి గాంచిన *బాంబే డైయింగ్* వారి
ఆకర్షణీయమైన వస్త్రములకు
*బాంబే డైయింగ్ షోరూం*
"శ్రీ లక్ష్మి"
*(శ్రీ లక్ష్మి క్లాత్ స్టోర్స్ బిల్డింగ్ పైన)*
కొత్తగూడెం
KANTA CHAP
B.A.P.




కైట్
బ్రాండ్
యూకలిప్టస్ తైలం
జలుబుకు తలనొప్పికి శ్లేష్మానికి
మేలైనది
పీటో కంపెని, మద్రాస్

# దేవుడు పంపిన మనిషి

పరమ శివుడు పక్కన నవ్వి "భలే వారండీ మీరు." అన్నాడు ఆయన అమాయకత్వానికి జాలి వేసింది. పాపం పాత కాలపు మనిషి అనుకున్నాడు లోపల.

ముసలాయన బస్సు దిగిపోయాడు.

బస్సు కదిలి వాయు వేగంతో పరుగు తీసింది.

నారాయణగూడాలో అక్కగారింటికి చేరేటప్పటికి నాలుగు దాటింది.

తెల్లవారితే పరమశివుడి మేనల్లుడికి అన్నప్రాసన.

"అక్కా సంచిలో వెండిగిన్నెవుంది. మీ అబ్బాయికి నాన్న కొనిచ్చాడు." అన్నాడు పడుకుంటూ.

సంచి వెతికింది ఆమె.

"వేళాకోళానికి ఇప్పుడేనా సమయం, కాసేపు నిదపో." అంది విసుగ్గా.

"వేళాకోళం ఏమిటక్కా?" అన్నాడు పరమశివుడు నిర్ఘాంతపోతూ.

"మరేమిటూ? వెండిగిన్నె ఎక్కడుంది?"

"సంచిలో లేదూ?"

"లేదు."

పరమశివుడి గుండె ఆగిపోయినట్లయింది సత్రైన పత్నైలో తప్ప తను ఎక్కడాదిగలేదు. ఏమైందబ్బా? అనుకున్నాడు. అతని కళ్ళకి ఆ ముసలాయన ఆకారం లీలగా కన్పించింది ఎంత నమ్మక ద్రోహం అనుకున్నాడు,

జరిగిందంతా విని ఆమె విరగబడి నవ్వింది.

"పోతే పోయిందిలే అక్కా! బావకి మాత్రం చెప్పకు. పరువుతీస్తాడు. రేపు మరొకటి కొనుక్కుని వస్తాలే." అన్నాడు పరమశివుడు దిగులుగా.

## *గ్రంథస్వీకారం : గమనిక*

స్థలాభావంచేత గ్రంథ స్వీకారం మాత్రమే ఆంధ్ర సచిత్ర వారపత్రికలో అప్పుడప్పుడు వేయుగలుగు తున్నాము. పుస్తకాల శీర్షిక క్రింద సుదీర్ఘమైన సమీక్షలు సాధ్యం కావు. గ్రంథస్వీకారం శీర్షికకి పంపేవారు రెండు ప్రతులు పంపవలసి వుంటుంది. దీనికి సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా సాధ్యంకానిపని అని మనవి. —సం.